

# ఏయూ లుక్స్

తెలుగు మాస పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891-2844000

జనవరి - 2022

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy

సంపుటి : 1 | సంచిక : 31 | పేజీలు : 4


## ఆంధ్రవిశ్వవిద్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

### వీసీ ప్రసాదరెడ్డి కి అభినందన వెల్లువ

ఏయూ న్యూస్, జనవరి :ఆంధ్రవిశ్వవిద్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డికి వర్సిటీ రెక్టార్ ఆచార్య కె.సమత, ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య



జి.వి రవీంద్రనాథ్ బాబు, ఓఎస్డి ఆచార్య వి.క్రిష్ణమోహన్ నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేసారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ సమిష్టిగా పనిచేస్తూ విశ్వవిద్యాలయాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం వీసీ ప్రసాద రెడ్డిని విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్స్, పాలక మండలి సభ్యులు, డీన్‌లు, విభాగాధిపతులు,





ఆచార్యులు, ఉద్యోగులు, సిబ్బంది, పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఏయూ క్యాలెండర్ ఆవిష్కరణ

ఆంధ్రవిశ్వవిద్యాలయం క్యాలెండర్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి శనివారం అకడమిక్ సెనెట్ మందిరంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఓఎస్డి ఆచార్య వి.క్రిష్ణమోహన్, ప్రిన్సిపాల్స్, డీన్‌లు, ఉద్యోగల సంఘాల నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గోనగా వర్సిటి క్యాలెండర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉందన్నారు. వర్సిటి ఉద్యోగులు కు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వైస్ ఛాన్సలర్ తెలిపారు.

4 వ పేజీలో



## రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అగ్రాసనం వేస్తోంది

### వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి

ఏయూ న్యూస్, జనవరి :రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అగ్రాసనం వేస్తోందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం ఏయూ పరిపాలనా భవనంలో ఏర్పాటు చేసిన సావిత్రిభాయి పూలే జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా విద్యార్థులను భాగస్వాములను చేస్తూ సావిత్రభాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో అన్ని పదవుల్లో మహిళలకు 50 శాతం అందిస్తూ వారి సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి బాటలు వేస్తున్నారన్నారు. దిశ చట్టం, దిశ యాప్‌ను ఏర్పాటు చేసి వారి బద్రతకు భరోసా అందిచారన్నారు. ఏయూ పాలక మండలి సభ్యులుగా 5గురు మహిళలను నియమించడం, విభాగాల్లో 60 శాతంపైగా విద్యార్థినులు ప్రవేశాలు పొందడం మహిళాభ్యుదయానికి తార్కాణాలన్నారు. త్వరలో వర్సిటీలో విద్యార్థినులకోసం ప్రత్యేకంగా అధునాతన వసతులతో హాస్టల్ సముదాయాన్ని నిర్మిస్తామన్నారు. భవిష్యత్తులో వర్సిటీలో చేపట్టే నియామకాలలో సైతం మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. క్రమశిక్షణ, ఉపాదికి అవసరమైన నైపుణ్యాలపై తర్ఫీదును అందించడం జరుగుతుందన్నారు. ప్రతీ విద్యార్థి ఒక రోల్ మోడల్‌గా మారాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.కఠిన చర్యలకు వెనుకాడం..విద్యార్థినులు, మహిళా పరిశోధకుల పట్ల అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తిస్తే ఎవ్వరినీ ఉపేక్షించేది లేదన్నారు. తమకు విద్యార్థులు, పరిశోధకులు నేరుగా వచ్చి ఫిర్యాదు చేయవచ్చునన్నారు. బాధ్యుతలపై తక్షణం చర్యలు తీసుకుంటామన్నారు.కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, ఓఎస్డి ఆచార్య వి.క్రిష్ణమోహన్, ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.వి రవీద్రనాథ్ బాబు, ప్రిన్సిపాల్ ఆచార్య విజయలక్ష్మి, హెచ్ఆర్‌డిసి సంచాలకులు ఆచార్య ఎన్.ఏ.డి పాల్, పితాని ప్రసాద్, వర్సిటీ ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పిఎం యువ మెంటార్‌షిప్‌కు ఎంపికైన ఏయూ విద్యార్థి

### అభినందించిన వైస్ ఛాన్సలర్ ప్రసాదరెడ్డి

ఏయూ న్యూస్, జనవరి :ప్రతిష్టాత్మకంగా కేంద్రప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రధానమంత్రి యువ మెంటార్‌షిప్ కార్యక్రమానికి ఏయూ తెలుగు విభాగం పరిశోధక విద్యార్థి దేవరకొండ ప్రవీణ్ కుమార్ ఎంపికయ్యారు. దేశ వ్యాప్తంగా 23 రాష్ట్రాల నుంచి 16 వేల మంది దీనికి దరఖాస్తు చేయగా 75 మందిని మాత్రమే ఎంపిక చేసారు. వీరిలో ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రవీణ్ ఒక్కరే దీనిలో స్థానం పొందారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అభినందిచారు. జాతీయ స్థాయిలో ఇటువంటి ప్రతిష్టాత్మక కార్యక్రమంలో భాగం కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయానికి, రాష్ట్రానికి పేరు తెచ్చే విధంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో తెలుగు విభాగ ఆచార్యులు అయ్యగారి సీతారత్నం తదితరులు పాల్గొన్నాను. ఈ సందర్భంగా ప్రవీణ్‌ను విభాగాధిపతి ఆచార్య జర్రా అప్పారావు తదితరులు అభినందించారు.

స్వాతంత్ర్య యోధులపై అధ్యయనం...

ప్రధానమంత్రి యువ మెంటార్‌షిప్ కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని ప్రాచుర్యంలోకి రాని పలువురు స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్రలను పుస్తక రూపంలోనికి తీసుకువస్తారు. దీనికి సంబంధించి పరిశోధన, సమాచార సంగ్రహణ చేయడానికి నెలకు రూ 50 వేలు చొప్పున ఆరు నెలల కాలానికి ప్రోత్సాహకంగా అందిస్తారు. ఆంధ్రరాష్ట్రంలో స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని, నేటికీప్రపంచానికి తెలియని స్వాతంత్ర్య యోధుల జీవితాలను వెలుగులోనికి తీసుకువచ్చి పుస్తక రూపం కల్పిస్తారు. పుస్తకాన్ని నేషనల్ బుక్ ట్రస్ట్ పుస్తక రూపంలో తీసుకువస్తుంది.



## ఏయూను సందర్శించిన నోబెల్ సాఫ్ట్ సిఈఓ

## ఏయూలో చెయిర్ ప్రొఫెసర్ ఏర్పాటుకు అంగీకారం

### ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి

ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని నోబెల్‌సాఫ్ట్ సాఫ్ట్‌వేర్ సంస్థ సిఈఓ వెంకట్ యెరుబండి బుధవారం ఉదయం సందర్శించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో ప్రత్యేకంగా సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి వర్సిటీలో ఏర్పాటు చేస్తున్న ఇంక్యుబేషన్ సెంటర్ పనితీరు,ప్రగతిని వివరించారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ స్టార్టప్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. విద్యార్థులను ఈ దిశగా నడిపించడంలో ఏయూతో కలసి రావాలని నోబెల్‌సాఫ్ట్ సిఈఓ వెంకట్ యెరుబండిని ఆహ్వానించారు. ఏయూ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు కల్పించే దిశగా చర్చించారు. ఈ సందర్భంగా ఏయూలో నెబెల్‌సాఫ్ట్ పేరుతో చెయిర్ ప్రొఫెసర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. దీనికి నోబెల్‌సాఫ్ట్ సిఈఓ సానుకూలంగా స్పందించారు.ప్రతిష్టాత్మకమైన ఏయూతో కలసి పనిచేస్తామన్నారు. విద్యార్థులకు అవసరమైన సహకారం అందించానికి, చెయిర్ ప్రొఫెసర్ ఏర్పాటుకు సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో సంస్థ మేనేజర్ సేల్స్ చానల్ శశి, ఏయూ ఓఎస్డి ఆచార్య వి.క్రిష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.



# ఏయూ లో ఇంకుబేషన్ సెంటర్

## ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి

ఏయూన్యూస్, జనవరి, ఆంధ్రవిశ్వవిద్యాలయంతో కలిసి పనిచేయడానికి సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్ ఆఫ్ ఇండియా(ఎస్‌టిపిఐ) ఆసక్తి వ్యక్తం చేసింది. భారత ప్రభుత్వ కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ నిర్వహణలో పనిచేస్తున్న స్వతంత్ర్య వ్యవస్థ ఎస్‌టిపిఐ సంసిద్ధత వ్యక్తం చేసింది. శుక్రవారం ఉదయం ఎస్‌టిపిఐ డైరెక్టర్, సైంటిస్ట్ జి సి.వి.డి రామ్ ప్రసాద్ నేతృత్వంలో ఎస్‌టిపిఐ ప్రతినిధుల బృంధం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో భేటీ అయ్యారు. తొలి దశలో రూ 19.75 కోట్లు వెచ్చించి 25వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ ఫెసిలిటీస్‌తో కూడిన ఎస్‌టిపిఐ ఇంక్యుబేషన్ సెంటర్‌ను ఏయూ ప్రాంగణంలో ఏర్పాటు చేయడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు. దీనికి సంబంధించిన అధికారిక లేఖను ఏయూ వీసీ ఆచార్య ప్రసాద రెడ్డికి అందజేశారు. దీనిని దశల వారీగా విస్తరిస్తామని, కేవలం తొలిదశలో 19.75 కోట్లు రూపాయలు వెచ్చించడం జరుగుతుందన్నారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఏయూ పంపిన ప్రతిపాదన పరిశీలించి, ఆసక్తి వ్యక్తం చేసిన ఎస్‌టిపిఐ, కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖలకు కృతజ్ఞతలు తెలిపారు. ఏయూలో ఇప్పటికే నాస్కామ్‌తో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, డిఆర్‌డిఓతో ఫుడ్ టెస్టింగ్ ల్యాబరేటరీ, అవంతీ ఫీడ్స్ సంస్థతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్,చెయిర్ ప్రొఫెసర్‌లు, ఏయూ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ ఏర్పాటు చేసిన విషయం వివరించారు. ఏయూలో ప్రత్యేకంగా నిర్మిస్తున్న ఇంక్యుబేషన్ సెంటర్, కంప్యూటర్ సెంటర్ తదితర అంశాలను వివరించారు.కార్యక్రమంలో ఎస్‌టిపిఐ సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎస్.రవి శంకర్, అడిషనల్ డైరెక్టర్ ఏ.వి మల్లేశ్వర రావు, ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్ సిఈఓ రవి ఈశ్వరపు తదితరులు పాల్గొన్నారు.

# అనధికార పార్కింగ్‌తో అవస్థలు

## మహిళా కళాశాల ఆనుకుని వ్యాపారాలతో విద్యార్థినులకు ఇబ్బందులు

## ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.కె భట్టి




ఏయూ న్యూస్, జనవరి, ఆంధ్రవిశ్వవిద్యాలయంకు చెందిన శివాజిపాలెంలోని మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రహారీ గోడను ఆనుకుని పదుల సంఖ్యలో వాహనాలను అనధికారికంగా పార్కింగ్‌చేసి వదిలేస్తున్నారు. దీని కారణంగా సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.కె భట్టి వాపోయారు. కళాశాల గేటుకు రెండు వైపులా నెలల తరబడి వాహనాలు నిలిపివేస్తున్నారని, దీని కారణంగా విద్యార్థినుల బధ్రతకు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. రాత్రివేళల్లో మందుబాబులు సైతం ఇక్కడకు రావడం, సమస్యలు సృష్టించడం



జరుగుతోందన్నారు. పోలీసు శాఖ, జీవీఎంసీ అధికారులు సత్వరం దీనిపై దృష్టిసారించి వాహనాలను ఇక్కడ నుంచి తొలగించే చర్యలు చేపట్టాలని కోరారు.కళాశాల ప్రహారీ గోడను ఆనుకుని ఇసుక, పిక్క, ఇటుక వ్యాపారాలు చేస్తున్నారని, రాత్రివేళల్లో వీరు లారీలలో వీటిని తెచ్చి ఇక్కడ డంపింగ్



చేస్తున్నారన్నారు. భారీ వాహనాలు ఢీకొట్టి వర్సిటీ ప్రధాన రక్షణ గోడ దెబ్బతిందన్నరు. లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన పహ్రారీ ఈ వ్యాపారుల స్వలాభం కారణంగా దెబ్బతిని కూలడానికి సిద్దంగా ఉందన్నారు. వీటిని తొలగించాలని వ్యాపారులకు పలుమార్లు చెప్పామని, వారు నిర్లక్ష్యంగా వ్యహరించడమే కాకుండా, తమపై తిరగబడుతున్నారన్నారు. వర్సిటీ గోడను అనుకుని వివిధ వ్యాపార దుకాణాలు వెలుస్తున్నాయి, వీటి కారణంగా ఆకతాయిల బెడద ఎదురవుతోందని, కళాశాలకు వచ్చే విద్యార్థినులు సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. పోలీసుశాఖ, జీవీఎంసీ అధికారులు వీటిపై స్పందించి చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# సక్రమంగా విధి నిర్వహణే నిజమైన దేశ సేవ

-దేశభక్తి ప్రజలను సంఘటితం చేస్తోంది
-రాష్ట ప్రభుత్వ సహకారంతో ఏయూలో అభివృద్ధి కార్యక్రమాలు
ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఏయూ న్యూస్, జనవరి, ప్రతి వ్యక్తి తన బాధ్యతలను, విధిని సక్రమంగా నిర్వహించడమే నిజమైన దేశ భక్తి అని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం ఏయూ న్యాయ కళాశాల వద్దనున్న బాస్కెట్‌బాల్ మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జాతీయ




పతాకాన్ని వీసీ ప్రసాద రెడ్డి ఎగురవేసారు. అనంతరం మాట్లాడుతూ దేశ భక్తి ప్రజలను సంఘటితంగా ఉంచుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో విశ్వవిద్యాలయంలో విభిన్న అభివృద్ధి కార్యక్రమాలను




చేపడుతున్నామన్నారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా యువతను విలువైన మానవ వనరులుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. రాజ్యాంగం ప్రజలకు హక్కులతో పాటు విధులను కల్పించిందన్నారు.రాజ్యాంగ పీఠిక మన దేశ ప్రత్యేకత, ప్రాధాన్యతలను తెలియజేస్తుందన్నారు.కార్యక్రమంలో భాగంగా ముందుగా పరిపాలనా భవనం వద్దనున్న మహాత్మగాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఎస్‌సిసి, ఎస్ఎస్ఎస్, ఏయూ సెక్యూరిటీ విభాగం, క్రీడా విభాగం విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, వలంటీర్లకు జిల్లా స్థాయి అవార్డులను అందజేశారు.కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య జి.వి రవీంద్రనాథ్ బాబు, ఓఎస్‌డి ఆచార్య వి.క్రిష్ణమోహన్, పాలక మండలి సభ్యులు



ఆచార్య టి.శోభశ్రీ, డాక్టర్ క్రిష్ణమంజరి పవార్ ప్రిన్సిపాల్స్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, కె.శ్రీనివాస రావు, పి.రాజేంద్ర కర్మార్కర్, విజయలక్ష్మి, డీన్‌లు టి.షారోన్ రాజు, ఎన్.ఏ.డి పాల్, ఎన్.సత్యనారాయణ, కె.బసవయ్య సిఎస్ఓ మహ్మద్ ఖాన్ తదితరులు







# విస్తృత అవగాహన, జ్ఞానానికి మూక్ కోర్సులు ఉపకరిస్తాయి

## -ఏయూ నుంచి మూక్ కోర్సులు ప్రారంభం

## ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఏయూ న్యూస్, జనవరి, విభిన్న శాస్త్రీయ అంశాలపై విస్తృత అవగాహన, జ్ఞానాన్ని అందించడానికి మేసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సెస్(మూక్) ఉపయుక్తంగా నిలుస్తాయని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం నుంచి నిర్వహించనున్న మూక్ కోర్సులను ఆయన ప్రారంభించారు. ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన లాంఛనంగా వీటిని ప్రారంభించారు. జాతీయ విశ్వవిద్యాలయాల తరహాలో ఏయూ మూక్ కోర్సును నిర్వహించి, పరీక్ష నిర్వహించి, ఉత్తీర్ణత సాధించిన వారికి సర్టిఫికేషన్ అందిస్తుందన్నారు. ప్రపంచంలో ఎక్కడనుంచయినా విద్యార్థులు వీటిని చేసే అవాకాశం ఉందన్నారు. ప్రపంచంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలతో పాటు, కేంద్రీయ విశ్వవిద్యాలయాలు ఈ తరహాలో మూక్ కోర్సులను అందిచడం జరుగుతోందన్నారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయం చొరవ తీసుకుని తొలి విడతలో 10 కోర్సులను మూక్ విధానంలో అందించడం జరుగుతోందన్నారు.

**కోర్సుల వివరాలు....**

గ్లోబల్ బిజినెస్ ఎన్విరాన్‌మెంట్ అండ్ ఎకనామిక్స్, బిజినెస్ కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రొడక్షన్ ఆపరేషన్స్ అండ్ ఎస్‌సిఎం, మోడరన్ మార్కెటింగ్ మేనేజ్‌మెంట్, బిజినెస్ రీసెర్చ్ మెథడాలజీ, బిజినెస్ అండ్ కార్పొరేట్ లా, హ్యూమన్ రిసోర్స్ అండ్ ఆర్గనైజేషనల్ బిహేవియర్, అకౌంటింగ్ అండ్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఫర్ బిజినెస్, మోడరన్ బిజినెస్ ఆర్గనైజేషన్ అండ్ మేనేజ్‌మెంట్ కోర్సులను ప్రారంభించారు. మార్చి 1 నుంచి జాబ్ రెడీనెస్ మాడ్యుల్స్, ఏప్రియల్ 1 నుంచి ఫైనాన్స్ ఫర్ నాన్ ఫైనాన్స్ ప్రొఫెషనల్స్ కోర్సులను సైతం ప్రారంభిస్తారు.కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.వి రవీంద్రనాథ్ బాబు, ఓఎస్‌డి ఆచార్య వి.క్రిష్ణమోహన్, కంప్యూటర్ సెంటర్ సంచాలకులు ఆచార్య కె.రమాసుధ, దూరవిద్య కేంద్రం సంచాలకులు ఆచార్య కె.విశ్వేస్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# చెయిర్ ప్రొఫెసర్ ఏర్పాటు చేయాలని వినతి

## ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

ఏయూ న్యూస్,జనవరి, ఆంధ్రవిశ్వవిద్యాలయంలో చెయిర్ ప్రొఫెసర్ ఏర్పాటు చేయాలని తుమ్మిడి రామ్ కుమార్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి కోరారు. మంగళవారం వీసీ తన కార్యాలయంలో తుమ్మిడి రామ్ కుమార్‌తో సమావేశమై వివిధ అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా రామ్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రవిశ్వవిద్యాలయం రాష్ట్రంలో అనేక విశ్వవిద్యాలయాలకు, కళాశాలలకు మాతృక వంటిదన్నారు. ఇటువంటి ప్రతిష్టాత్మక విద్యా సంస్థలో భాగం కావడం తమకు ఆనందాన్నిస్తుందన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో చెయిర్ ప్రొఫెసర్ ఏర్పాటు చేయడానికి సూత్రప్రాయంగా అంగీకరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.వి.రవీంద్రనథ్ బాబు, ఓఎస్‌డి ఆచార్య వి.క్రిష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.



# యువతను సివిల్ సర్వీసెస్‌వైపు నడిపించండి

ఏయూ న్యూస్,జనవరి, ఆంధ్రవిశ్వవిద్యాలయం యువతను సివిల్ సర్వీసెస్ దిశగా నడిపించాలని మేఘాలయ రాష్ట్ర అడిషనల్ డిజిపి, యానిమల్ హజ్బెండరీ, లేబర్, కోపరేటివ్ సొసైటీస్ ప్రిన్సిపల్ సెక్రటరీ జి.హెచ్.పి రాజు అన్నారు. మంగళవారం ఆయన ఏయూను సందర్శించి వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 95 సంవత్సరాల చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. యువతను సన్మార్గంలో నడిపించడం ఎంతో అవసరమన్నారు. వ్యవస్థ ఎంతో ప్రధానమని దీనిని పరిరక్షించడం ప్రధానమన్నారు. విశ్వవిద్యాలయంలో క్రమశిక్షణ, సమయపాలనకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. దీనిని పర్యవేక్షణకు సాంకేతికత సహాయకారిగా నిలుస్తుందన్నారు. విశ్వవిద్యాలయాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దడానికి, విద్యార్థులకు, సిబ్బందికి ఉపయుక్తంగా శౌచాలయాల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ నిధులను అందిస్తుందని, దీనికి దరఖాస్తు చేయాలని సూచించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో చదువుకుని సివిల్ సర్వీసెస్‌కు ఎంపికైన వారితో ప్రత్యేకంగా ఒక విభాగాన్ని ఏర్పాటు చేయాలన్నారు. పూర్వవిద్యార్థుల వెబ్‌సైట్‌లో దీనికి ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏయూలో అప్లయిడ్ జియాలజీ విద్యార్థిగా తాను చదువుకున్న రోజులను ఆయన గుర్తుచేసుకున్నారు.ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి వర్సిటీ తరపున జి.హెచ్.పి రాజును సత్కరించారు. అనంతరం ప్రిన్సిపల్ సెక్రటరీ జి.హెచ్.పి రాజు ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య జి.వి.రవీంద్రనాథ్ బాబు, ఓఎస్‌డి ఆచార్య వి.క్రిష్ణమోహన్‌లతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.

# సాంకేతికతను ఉపయుక్తంగా మార్చుకోవాలి

## క్రియేటివ్ కామర్స్ క్లబ్ ప్రారంభం

## ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్

ఏయూ న్యూస్, జనవరి, యువత సాంకేతికతను ఉపయుక్తంగా మార్చుకుంటూ ఉన్నతంగా రాణించాలని ఏయూ ఓఎస్‌డి ఆచార్య వి.క్రిష్ణమోహన్ అన్నారు. గురువారం ఏయూ కామర్స్‌మేనేజ్‌మెంట్ విభాగంలో నిర్వహించిన క్రియేటివ్ కామర్స్ క్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా సాంకేతిక విస్తృతి శర వేగంగా జరుగుతోందన్నారు. దీనికి దృష్టిలో ఉంచుకుని ప్రతీ విద్యార్తి సాంకేతికతను లాభదాయకంగా నిలుపుకుంటూ సత్వర సేవలు అందించే నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.డిసిఎంఎస్ విభాగాధిపతి ఆచార్య పి.విశ్వనాథం మాట్లాడుతూ విద్యార్థులకు శాస్త్ర సంబంధ జ్ఞానంతో పాటు సెమినార్‌లు, శిక్షణ తరగతులు, విభిన్న సంస్థల నిపుణులు, పరిశ్రమల నిపుణులతో శిక్షణ తరగతులు అందించడం జరగుతుందన్నారు.బిఓఎస్ చైర్మన్ ఆచార్య జాలాది రవి మాట్లాడుతూ విద్యార్థులను సంపూర్ణ వ్యక్తిత్వంతో తీర్చిదిద్దడానికి వారిలో సామర్థ్యాలను వెలికితీయడానికి ఇటువంటి కార్యక్రమాలు ఉపయుక్తంగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో డీన్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, ఆచార్య ఏ.నరసింహా రావు,ఆచార్య అరుణ్ కుమార్, వై.వి రెడ్డి, ఆచార్య బి.మోహన వెంకట రామ్ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో విభాగ ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# రక్షణ రంగ ఉద్యోగులకు ఆన్‌లైన్ ఎం.ఏ కోర్సును ప్రారంభిస్తాం

## ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి వెల్లడి



ఏయూ న్యూస్, జనవరి, రక్షణ రంగాలలో పనిచేస్తున్న, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ఉపయుక్తంగా ఆన్‌లైన్ విధానంలో ఎంఏ(హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్) కోర్సును ప్రారంభిస్తామని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. గురువారం ఉదయం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో రక్షణ రంగాలలో పనిచేసి పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు బిఏ(హెచ్‌ఆర్ఎం) డిగ్రీల ప్రధానోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఏయూ త్వరలో అకడిమక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్‌ను ప్రారంభిస్తామని, దీనిపై అనుమతులు కోరుతూ యూజీసీకి లేఖ రాయడం జరిగిందన్నారు. స్కూల్ ఆఫ్ డిఫెన్స్ స్టడీస్‌ను ఏర్పాటు చేస్తామని, స్కూల్ ఆఫ్ వొకేషనల్ స్టడీస్, డిఫెన్స్ టెక్నాలజీలో ఎంటెక్ కోర్సుల నిర్వహణపై ప్రతిపాదన ఉందన్నారు. అనుమతులు లభిస్తే సత్వరం వీటిని ప్రారంభించడం జరుగుతుందన్నారు.రక్షణ రంగాలలో పనిచేసే సిబ్బంది విభిన్న రంగాలలో నిష్ణాతులని, విభిన్న సాంకేతికతలు, విదేశీ ఉపకరణాలతో పనిచేసిన సామర్థ్యం వీరి సొంతమన్నారు. వీరి నైపుణ్యాలను పరిగణలోనికి తీసుకుని, మౌఖిక పరీక్ష(వైవా) నిర్వహించి వీరికి డిగ్రీలను అందించడం జరుగుతోందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి కోరుకున్న విధంగా ఆంధ్రవిశ్వవిద్యాలయం తన పరిధిని విస్తరిస్తోందన్నారు. ప్రస్తుతం ఏపీలోని మాజీ సైనికోద్యోగులకు డిగ్రీలను అందించే ప్రక్రియను ప్రారంభించామని, భవిష్యత్తులో ఇతర రాష్ట్రాలు కోరితే వారికి సైతం మా సేవలు అందిస్తా మన్నారు.సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ బ్రిగేడియర్ వి.వి రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రవిశ్వవిద్యాలయం చొరవ చూపి అందిస్తున్న బిఏ డిగ్రీ మాజీ సైనికోద్యోగులు ఉన్నత ఉపాధి అవకశాలను పొందడానికి, నూతన జీవితాలను ప్రారంభించడానికి ఎంతో ఉపయుక్తంగానిలుస్తాయ న్నారు. ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.వి రవీంద్రనాథ్‌బాబు, ఓఎస్‌డి ఆచార్య వి.క్రిష్ణమోహన్, డాక్టర్ ఉజ్వల్ కుమార్ ఘటక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రవిశ్వవిద్యాలయం లో నూతన సంవత్సర వేడుకలు

## వీసీ ప్రసాదరెడ్డి కి అభినందన వెల్లువ

1 వ పేజీలో తరువాయి



















